జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | గురువారం 4 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 122 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



# పిల్ల దొరకదు... పెళ్లి కాదు!

వయసు మీద పడుతున్నా పెళ్లి కాని ప్రసాదులు ఎందరో..

"...బాబ్బాబు మా అబ్బాయికి సంబంధం చూసిపెట్టండి" అంటూ తల్లిదండ్రుల వేడుకోలు

కొన్ని చోట్ల ఎదురు కట్నం ఇచ్చినా పెళ్లిళ్లు కుదరని పరిస్థితి

ఎళ్లెప్పుడు చేసుకుంటావ్? అనే ప్రశ్నలతో యువకులపై మానసిక ఒత్తిడిలి పిల్ల దొరికినా సవాలక్ష కండీషన్లు...

ప్రభుత్వ ఉద్యోగం ఉంటేనే ఓకే అంటున్న పిల్లనిచ్చేకుటుంబాలు

లిఈ ఏడాది పెళ్లిళ్ల సీజన్ ముగుస్తుశీడడంతో ఈ ఏడు కాకున్నా వచ్చేఏడన్న మంచి సంబంధం దొరికేనా...!

పెళ్ళికానీ అబ్బాయిలు ఎదురుచూపు?

కులాలను వేధిస్తున్న ఆడపిల్లల కొరత

సమాజంలో మారుతున్న వివాహ ధోరణులపె

_ఆందోళన.. ప్రజాజ్యోతి ప్రతినిధి ప్రత్యేక కథనం

ఒకప్పుడు అమ్మాయిల పెళ్లిళ్ల విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చదువుకున్న, ఉద్యోగాలు చేస్తున్న యువకులు కూడా పెళ్లి సంబంధాలు కుదరక ఇబ్బందులు పడుతున్నారు. వయసు 30, 35 దాటినా పెళ్లి కాని యువకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ "మా అబ్బాయికి మంచి సంబంధం ఉంటే చెప్పండి" అంటూ తల్లిదండ్రులు బంధువులు, స్నేహితులు, మధ్యవర్తుల చుట్టూ తిరుగుతున్న దృశ్యాలు సాధారణంగా కనిపిస్తున్నాయి. కొన్ని కుటుంబాలు ఎదురు కట్నం ఇవ్వడానికి కూడా సిద్ధపడుతున్నా, ఆశించిన సంబంధాలు కుదరడం లేదని వాపోతున్నారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియల పురోగతిని పరిశీలించారు ఈ సందర్భంగా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 18,840 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో 15,000 క్వింటాళ్ల మొక్కజొన్నను ఇప్పటికే గోదాములకు తరలించగా, ప్రస్తుతం కేంద్రం వద్ద 3,840 క్వింటాళ్ల మొక్కజొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు. అలాగే కేంద్రంలో ఇంకా 16 మొక్కజొన్న కుప్పలు ఉండగా, వాటి ద్వారా సుమారు 3,000 సంచుల మొక్కజొన్న కొనుగోలు జరిగే అవకాశం ఉందని వివరించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. జూన్ 7వ తేదీలోగా మొక్కజొన్న సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని డీఎం మార్క్‌ఫెడ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారి (డీసీఓ), డీఎం మార్క్‌ఫెడ్, జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం (సివిల్ సప్లైస్), తహసీల్దార్ సత్యనారాయణ. ఎంపీడీవో, సంతోష్ కుమార్. వ్యవసాయ అధికారి (ఎంఏఓ), మానిటరింగ్ అధికారి, పీఏసీఎస్ అధ్యక్షులు, సర్పంచ్ సుబ్బారావు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పీఏసీఎస్ కార్యదర్శి, సిబ్బంది, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొలాల్లో పొంచి ఉన్న విద్యుత్ మృత్యువు



వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ వైర్లతో రైతుల్లో ప్రాణభయం

అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాద అంచున వ్యవసాయ భూములు

చర్యలు చేపట్టకపోతే భారీ

ప్రాణనష్టం తప్పదని గ్రామస్తుల హెచ్చరిక

# అడ్లూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం





**కామారెడ్డి రూరల్, జూన్ 3 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచడం, విద్యపై అవగాహన కల్పించడం లక్ష్యంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం కామారెడ్డి మండలంలోని అడ్లూరు గ్రామంలో గ్రామ సభతో పాటు బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన బడిబాట ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొని విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన గ్రామ సభలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాల పెంపుపై చర్చించారు.
ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 551 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని ఆర్. లాస్యను డీఈఓ రాజు, స్థానిక కౌన్సిలర్ మహేష్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10 శాతం అడ్మిషన్లు పెరిగేలా కార్యాచరణ రూపొందించి అందరూ కృషి చేయాలని డీఈఓ రాజు సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి పాఠశాల వయస్సు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మహేష్, ఎంఈఓ, కోఆర్డినేటర్లు, సీఆర్పీ రాములు, ఏఏపీసీ చైర్మన్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని అధికారులకు సూచన**





**సదాశివనగర్, మే 03 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మోడేగాం గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న లబ్ధిదారురాలు పిల్లి సాయవ్వతో కలెక్టర్ మాట్లాడారు. గతంలో పూరి గుడిసెలో నివసిస్తూ వర్షాలకు తన ఇల్లు కోల్పోయానని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు ద్వారా సురక్షితమైన నివాసం కలగబోతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తమలాంటి పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లాను గుడిసెలు లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రతి కుటుంబానికి సురక్షితమైన గృహం అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లలో పూరి గుడిసెలో ఉన్నవారిని గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని, ఎక్కడా కూడా పూరి గుడిసెలు కనిపించకూడదని, అధికారులు ప్రతీ గ్రామాన్ని పర్యటించి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ పేద కుటుంబాల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఐకేపీ ఆధ్వర్యంలో రూ.1.59 కోట్లు 45 లక్షల బ్యాంకు రుణాలను 90 మంది లబ్ధిదారులకు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని, కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే కార్యకలాపాలను చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి విజయపాల్ రెడ్డి, ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో సతీష్ కుమార్. సర్పంచ్ గంగాధర్. ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట షెడ్యూల్ లో భాగంగా బాల్కొండ ఉన్నత పాఠశాలలో గ్రామ సభ



**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 3** బడి బాటలో భాగంగా ఈరోజుతెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యాచరణ ప్రకారంప్రొఫెసర్ జయశంకర్ బడి బాట విద్యార్థుల నమోదు కార్యక్రమంపై చర్చించడానికి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.
గ్రామంలోని పాఠశాల వయస్సు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడానికి ప్రతిజ్ఞ చేయడం.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం అనేది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి, విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరించడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రత్యేక డ్రైవ్. చేపట్టిందని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు.గ్రామంలోని బడి ఈడు గల ప్రతి చిన్నారిని, డ్రాప్-అవుట్‌లను మరియు అంగన్‌వాడీల్లో 5 ఏళ్లు నిండిన పిల్లలను సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులకు, అంగన్వాడీ టీచర్లకు,ఐకెపి మహిళా సమాఖ్యలకు అవగాహన కల్పించడం నాణ్యమైన విద్యతోపాటు, అధునాతన సాంకేతిక పద్ధతుల పద్ధతుల ద్వారా బోధన, అనుభవం గల, అత్యున్నత అర్హతలు గల ఉపాధ్యాయ బృందం, అన్ని అంగులతో కూడినటువంటి మౌలిక సదుపాయాలు, ఏ ఆర్ వి ఆర్ ద్వారా బోధన, రోబోటిక్స్ పై శిక్షణ, ఎక్స్పోజర్ విజిట్, వృత్తి విద్య కోర్సులు, వీటితోపాటు ఐఐటి మద్రాస్ సమన్వయంతో సర్టిఫికెట్ కోర్సు ఇంటెన్సివ్,పాఠ్య బోధనతో పాటు జీవిత పాఠాలను బోధించడం ఉచితంగా అందించే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌లు, యూనిఫాంలు, రాగిజావ మరియు అల్పాహారం మధ్యాహ్న భోజన పథకాలపై ప్రభుత్వం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని తల్లిదండ్రులు దీనిపై ఆలోచించాలన్నారు.పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు, మహిళా సంఘాలు మరియు గ్రామ పెద్దల భాగస్వామ్యంతో ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని మండల విద్యాశాఖ అధికారి అన్నారు. గ్రామసభలో రచించిన విషయాలు గ్రామంలోని ఇంటింటి సర్వే ద్వారా బడికి వెళ్లని పిల్లలను గుర్తించడం. నమోదు ప్రక్రియను విజయవంతం చేయడానికి రోజువారీ కార్యక్రమాల ప్రణాళికను రూపొందించడం. వలస కుటుంబాల పిల్లల విద్య కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం. "ప్రతి చిన్నారి బడిలోకి" అనే నినాదంతో ర్యాలీలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడం ఈ గ్రామ సభ యొక్క ప్రధానోద్దేశం ఈ బడిబాట కార్యక్రమం ద్వారా గ్రామంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 100% ప్రవేశాలు జరిగేలా చూడటం గ్రామసభ ముఖ్య లక్ష్యం.

ముఖ్య విషయాలు

మండల కేంద్రంలోని పి ఏం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, మహిళా సమాఖ్య గ్రూపులు, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు,ప్రభుత్వ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగారాం,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఎం ప్రశాంత్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారిగా ఎల్ మల్లికార్జున్



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 03. (ప్రజాజ్యోతి)** విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. మల్లిఖార్జున్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## కారేగాం గ్రామంలో బడిబాట కార్యక్రమం




నిజామాబాదు ప్రజాజ్యోతి జూన్ 03:చందూర్ మండలంలోని కారేగాం గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించి విద్యను అందించాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సాయిలు, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, సర్పంచ్ డా. లాల్ సింగ్, గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం



**రుద్రూర్, జూన్ 3 (ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండల విద్యాశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన లయన్ రామ్ సింగ్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువా కప్పి,పూలమాలలు వేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె.వి. మోహన్ మాట్లాడుతూ,విద్యారంగ అభివృద్ధికి మండల విద్యాశాఖ అధికారి రామ్ సింగ్ కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం రామ్ సింగ్ మాట్లాడుతూ,తనపై చూపిన అభిమానానికి లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ శ్యామ్ సుందర్ పహాడే,పత్తి రాము,ప్రశాంత్ గౌడ్,సాగర్,గంగాధర్,మధు,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నీరడి భూమయ్య మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సంతాపం

కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



**కామారెడ్డి రూరల్ జూన్ 3 (ప్రజాజ్యోతి):** రాజంపేట మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ, ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీరడి శంకర్ గారి సోదరుడు నీరడి భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ బుధవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా భూమయ్య చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చిన జాజాల సురేందర్, భూమయ్య మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ తరఫున తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. భూమయ్య గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, అందరి అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తిగా గుర్తుండిపోతారని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, భూమయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# పిల్ల దొరకదు... పెళ్లి కాదు!

వయసు మీద పడుతున్నా పెళ్లి కాని ప్రసాదులు ఎందరో..

"...బాబ్బాబు మా అబ్బాయికి సంబంధం చూసిపెట్టండి" అంటూ తల్లిదండ్రుల వేడుకోలు

కొన్ని చోట్ల ఎదురు కట్నం ఇచ్చినా పెళ్లిళ్లు కుదరని పరిస్థితి

ఎళ్లెప్పుడు చేసుకుంటావ్? అనే ప్రశ్నలతో యువకులపై మానసిక ఒత్తిడిలి పిల్ల దొరికినా సవాలక్ష కండీషన్లు... ప్రభుత్వ ఉద్యోగం ఉంటేనే ఓకే అంటున్న పిల్లనిచ్చేకుటుంబాలు

లిఈ ఏడాది పెళ్లిళ్ల సీజన్ ముగుస్తుశీదడంతో ఈ ఏడు కాకున్నా వచ్చేఏడన్న మంచి సంబంధం దొరికేనా...!లిపెళ్ళికానీ అబ్బాయిలు ఎదురుచూపు?

కులాలను వేధిస్తున్న ఆడపిల్లల కొరత

సమాజంలో మారుతున్న వివాహ ధోరణులపె

_ఆందోళన.. ప్రజాజ్యోతి ప్రతినిధి ప్రత్యేక కథనం



**ప్రజా జ్యోతి, ఏర్గట్ల, జూన్3;** ,ఒకప్పుడు అమ్మాయిల పెళ్లిళ్ల విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. చదువుకున్న, ఉద్యోగాలు చేస్తున్న యువకులు కూడా పెళ్లి సంబంధాలు కుదరక ఇబ్బందులు పడుతున్నారు. వయసు 30, 35 దాటినా పెళ్లి కాని యువకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ "మా అబ్బాయికి మంచి సంబంధం ఉంటే చెప్పండి" అంటూ తల్లిదండ్రులు బంధువులు, స్నేహితులు, మధ్యవర్తుల చుట్టూ తిరుగుతున్న దృశ్యాలు సాధారణంగా కనిపిస్తున్నాయి. కొన్ని కుటుంబాలు ఎదురు కట్నం ఇవ్వడానికి కూడా సిద్ధపడుతున్నా, ఆశించిన సంబంధాలు కుదరడం లేదని వాపోతున్నారు.

ఇక పెళ్లి సంబంధాల విషయంలో అమ్మాయిల కుటుంబాలు అనేక షరతులు విధిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం ఉండాలి, సొంత ఇల్లు ఉండాలి, మంచి జీతం ఉండాలి, నగరంలో స్థిరపడాలి వంటి నిబంధనలు ముందుకు వస్తున్నాయి. ఫలితంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న లేదా వ్యవసాయంపై ఆధారపడిన యువకులు వెనుకబడుతున్నారు.

మరోవైపు "పెళ్లెప్పుడు చేసుకుంటావ్?" అనే ప్రశ్న యువకులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తోంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు అడిగే ప్రశ్నలు కొందరిలో ఆత్మన్యూనతాభావాన్ని పెంచుతున్నాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. సామాజిక మార్పులు, ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం వలసలు, పెరిగిన అంచనాలు, తగ్గుతున్న జననాల రేటు వంటి అనేక కారణాలు ఈ పరిస్థితికి దారితీస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వివాహం అనేది కేవలం ఆర్థిక స్థితి లేదా ఉద్యోగంతో కాకుండా వ్యక్తిత్వం, పరస్పర అవగాహన, కుటుంబ విలువల ఆధారంగా జరగాలని పెద్దలు సూచిస్తున్నారు. "పెళ్లి వయసు దాటిపోతున్నా... పిల్ల దొరకడం లేదు. ఇది వ్యక్తిగత సమస్య మాత్రమే కాదు, సమాజం ఆలోచించాల్సిన అంశంగా మారింది" అని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడు కాకున్నా మల్ల వచ్చే ఏడాదైనా మంచి సంబంధం దొరకకపోతుందా అని ఆశవాహులు ఎదురుచూస్తూ కాలం గడిపేస్తున్నారు.

# విద్యాశాఖ కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 03. (ప్రజాజ్యోతి)** బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్స్ ఎడ్యుకేషనల్ సెక్రెటరీ, అభినవ్ అభిలాష విద్యా శాఖ సెక్రటరీ యోగితారాణా , డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలిన్, హయ్యర్ ఎడ్యుకేషన్ దేవసేన అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో), జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డి ఐ ఈ ఓ)లతో కలసి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" ప్రవేశాల ప్రత్యేక కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీఎస్), మోడల్ స్కూళ్లలో విద్యార్థుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. భవిత కేంద్రాల బలోపేతం, కొత్త ప్రీ-ప్రైమరీ విభాగాల ప్రారంభం, జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న పాఠశాలల పునఃప్రారంభం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.

డిజిటల్ విద్యను ప్రోత్సహించేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, ఏ ఎక్స్ ఎల్, ఏఐ-పిఐ-జామ్ వంటి వేదికల వినియోగాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ సకాలంలో పంపిణీ చేయడంతో పాటు, సెర్ప్ బృందాల ద్వారా యూనిఫార్మ్‌ల కుట్టింపు ,పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో విద్యా కార్యక్రమాల అమలుపై నిరంతర పర్యవేక్షణతో పాటు రోజువారీ పురోగతి సమీక్ష నిర్వహించాలని సమావేశంలో సూచించారు.



# జ్వరంతో బాధపడుతున్న రోగికి మలేరియా పరీక్షలు నిర్వహించాలి

-ఎల్లారెడ్డి డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాగూర్

**నాగిరెడ్డిపేట్,జూన్3(ప్రజాజ్యోతి);** జూన్ మాసంలో జ్వరంతో బాధపడుతు ఆసుపత్రికి వచ్చే రోగికి మలేరియా పరీక్షలు నిర్వహించాలని ఎల్లారెడ్డి డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాగూర్ అన్నారు.బుధవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్,జప్తి జానకంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ ఆరోగ్య, పారిశుధ్య మరియు పోషణ దినోత్సవం కార్యక్రమాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల యాంటీ మలేరియా భాగంగా ప్రతి జ్వర బాధితుని నుండి రక్త నమూనాలు సేకరించి మలేరియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్‌నైట్ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు 0-5 సంవత్సరాల పిల్లలు ఉన్న ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి, డయేరియా నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గర్భిణీలు, బాలింతలు, కౌమారదశ బాలబాలికలు మరియు గ్రామీణ ప్రజలకు ఆరోగ్య విద్య, పోషకాహారం, పారిశుధ్యం, తల్లి-శిశు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.డయేరియా మరియు మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన్ కుమార్,సూపెర్వైజర్ సునంద,ఏంఎల్ హెచ్పి అపర్ణ ,ఆరోగ్య కార్యకర్తలు సంధ్య,మంగ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నూతన పంచాయితీ కార్యదర్శికి సన్మానం



**నాగిరెడ్డిపేట్,జూన్3(ప్రజాజ్యోతి);**దనాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సంజీవులును బుధవారం గ్రామా బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఇటీవల జరిగిన పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లో ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శిగా కొనసాగిన నరేష్ ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గండివేట్ నుండి బదిలిపై విచ్చేసిన సంజీవులు బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శిని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలు తమ వంతుగా సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు విష్ణు, గోపాల్, బిక్షపతి, రాజు, రమేష్, భవేష్, కృష్ణమూర్తి, శేఖర్,నర్సింలు,పవన్,కే.ప్రవీణ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓ లు బాధ్యత స్వీకరణ

ఏవో భాను శ్రీ





**రామారెడ్డి జూన్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం వ్యవసాయ శాఖ లో వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారిగా పనిచేసిన బాల్ దేవ్ రాకేష్ బదిలీపై వెళ్లడం జరిగింది. వారి స్థానంలో బదిలీలో భాగంగా రామారెడ్డి క్లస్టర్ విస్తీర్ణ అధికారిగా మినుకుల రాకేష్, అదేవిధంగా అన్నారం ఏఈఓ గా శిల్ప బాధ్యతలు స్వీకరించినట్లు మండల వ్యవసాయ అధికారి ఏవో భాను శ్రీ తెలపడం జరిగింది.

## ఎస్పీని కలిసిన ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్



**రామారెడ్డి జూన్ 03 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ను మర్యాదపూర్వకంగా ఎస్సీ,ఎస్టీ,జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ జాయింట్ సెక్రెటరీ కీసరి రాజు కలవడం జరిగింది.

## వార్డులోని సమస్యలు పరిష్కరించాలి



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 03. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని 49 వార్డులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వార్డుల వారిగా సమస్యల జాబితా రూపొందించి బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ పర్వతాలు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్లు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో అన్ని వార్డులలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని ముఖ్యంగా శానిటైజేషన్ సమస్య అన్ని వార్డులలో ఉందని, చాలా వార్డుల్లో నూతనంగా సి సి రోడ్డులు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వరద నీరు ఇబ్బంది లేకుండా చూడాలని, ఇంతే కాకుండా వార్డుల వారిగా సమస్యలు అన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళమని అన్నారు. వాటిని సాధ్యమైనంత తొందర పరిష్కరించి గత వర్షాకాలం ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్ద డ్రైనేజీలను ముందు చూపుతో మట్టి తీయిస్తే వరద నీరు రోడ్ల పైకి రాకుండా

# పొలాల్లో పొంచి ఉన్న విద్యుత్ మృత్యువు

**వేలాడుతున్న 11 కేవీ విద్యుత్ వైర్లతో రైతుల్లో ప్రాణభయం**
**అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాద అంచున వ్యవసాయ భూములు**
**చర్యలు చేపట్టకపోతే భారీ ప్రాణనష్టం తప్పదని గ్రామస్తుల హెచ్చరిక**



**కామారెడ్డి, రూరల్ జూన్ 03 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండల పరిధిలోని గర్గుల్ గ్రామ వడ్లూరు శివారులో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగా రైతుల ప్రాణాలు ప్రమాదంలో పడిన పరిస్థితి నెలకొంది. గ్రామ శివారులోని వ్యవసాయ భూముల మధ్యుగా వెళ్లే 11 కేవీ విద్యుత్ లైన్ల వైర్లు అత్యంత ప్రమాదకరంగా కిందకు వేలాడుతూ ఉండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గర్గుల్ గ్రామానికి చెందిన వడ్లూరు శివారులో వందల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వ్యవసాయ పనుల కోసం ప్రతిరోజూ వందలాది మంది రైతులు, కూలీలు పొలాలకు వెళ్తుంటారు. అయితే పొలాల మధ్యుగా వెళ్లే విద్యుత్ లైన్లకు సంబంధించిన వైర్లు చాలా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండటంతో ప్రతి క్షణం ప్రమాద భయం వెంటాడుతోంది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వంగిపోవడంతో వైర్లు మరింత కిందకు జారిపోయాయని రైతులు చెబుతున్నారు. ట్రాక్టర్లు, రోటావేటర్లు, హార్వెస్టర్లు, స్ప్రేయింగ్ యంత్రాలు వంటి వ్యవసాయ పరికరాలు వినియోగించే సమయంలో విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పొడవైన వ్యవసాయ యంత్రాలతో పనులు చేసే సమయంలో రైతులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు.
విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండటంతో వ్యవసాయ పనులు మాత్రమే కాకుండా పశువుల సంచారానికి కూడా ముప్పుగా మారాయి. పశువులను మేతకు తీసుకెళ్లే రైతులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సి వస్తోందని తెలిపారు. ఒకవేళ గాలులు, వర్షాలు లేదా ఇతర కారణాలతో వైర్లు తెగిపడి నేలపై పడితే మనుషులు, పశువులు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. బలమైన గాలులు వీచినప్పుడు స్తంభాలు మరింత వంగిపోయే అవకాశం ఉండటంతో పాటు విద్యుత్ తీగలు తెగిపోయే ప్రమాదం కూడా ఉందని వారు పేర్కొన్నారు.
గతంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి విద్యుత్ ప్రమాదాల కారణంగా ప్రాణనష్టం జరిగిన ఘటనలను గుర్తు చేస్తూ, తమ గ్రామంలో కూడా అలాంటి ఘటన జరగకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై గతంలో పలుమార్లు విద్యుత్ శాఖ సిబ్బందికి, స్థానిక లైన్‌మెన్‌కు సమాచారం అందించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు వచ్చి పరిశీలించడం తప్ప సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని రైతులు వాపోతున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసిన సమయంలో ఉన్న భద్రతా ప్రమాణాలు ప్రస్తుతం కనిపించడం లేదని తెలిపారు. కాలక్రమేణా స్తంభాలు బలహీనపడటం, నిర్వహణ లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు అభిప్రాయపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి ఉంటే ఈ సమస్య ఇంత తీవ్రంగా మారేది కాదని పేర్కొన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన ఈ సమయంలో రైతులు పొలాల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు. నాట్లు, ఎరువుల చల్లడం, కలుపు తీయడం, నీటి నిర్వహణ వంటి పనుల కోసం ప్రతిరోజూ పొలాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇలాంటి సమయంలో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతుండటంతో రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. పంటల సాగు కంటే ముందు ప్రాణాల భద్రతపై ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి గర్గుల్ గ్రామ వడ్లూరు శివారులోని విద్యుత్ లైన్లను అత్యవసరంగా పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలను భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పైకి ఎత్తడంతో పాటు వంగిపోయిన స్తంభాలను మార్చి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే మొత్తం లైన్‌ను పునరుద్ధరించి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలు, రైతుల భద్రత, పశువుల సంరక్షణ దృష్ట్యా ఈ సమస్యను అత్యవసర అంశంగా పరిగణించి వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించకపోతే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, అలాంటి ఘటన జరిగితే దానికి పూర్తిగా సంబంధిత శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని గర్గుల్ గ్రామ రైతులు, గ్రామ పెద్దలు హెచ్చరిస్తున్నారు.
"ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు కాదు... ప్రమాదం జరగకముందే రక్షణ చర్యలు అవసరం" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# కలెక్టర్ కి తెలిస్తే కానీ మంజూరు కానీ ఇందిరమ్మ ఇళ్ళు

ఇందిరమ్మ ఇళ్ళు కోసం కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 3** బీబీపేట మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు బుధవారం రోజున ఎల్లమైన నందిని నరేష్ ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తి ఇందిరమ్మ ఇళ్ళు కోసం గత 15రోజుల నుండి బిబిపేట్ గ్రామపంచాయతీ సెక్రెటరీ, ఎంపీడీవో వద్దకు తిరిగి తిరిగి బేజారు అయి బుధవారం రోజున బీబీపేట్ నుండి కామారెడ్డి వరకు ఇందిరమ్మ ఇళ్ళు కొరకు కలెక్టర్ ను కలవడానికి తన భార్య పాప తో కలిసి పాదయాత్ర చేస్తుండగా మార్గమధ్యంలో దోమకొండ వద్ద అడిషనల్ కలెక్టర్ కలిసి విషయం తెలుసుకొని ఇంటి మంజూరు ఇవ్వడం జరిగింది. బాధితుడిని వివరణ కోరగా నాకు మొదటి విడుదల ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది.కానీ నాకు ఇల్లు ఇవ్వడానికి గ్రామ కార్యదర్శి, ఎంపీడీవో గారి వద్దకు గత 15 రోజులు గా వెళ్లగా వారు మీకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కుదరదు అని ఇల్లు ఇవ్వడానికి సాంకేతిక ఇబ్బంది ఉన్నదని చెప్పి ఇంటిని మంజూరు చేయడం కుదరదని చెప్పగా బాధితుడు తిరిగి తిరిగి అలిసిపోయి చివరిగా కలెక్టర్ ని కలిస్తేనే ఇల్లు మంజూరు అవుతుందనే ఉద్దేశంతో ఈరోజు బీబీపేట్ నుండి తన భార్య, కూతురితో కలిసి బిబిపేట్ నుండి కలెక్టరేట్ కు ఎండ అని చూడ కుండా కళ్ళకు బొబ్బలు వచ్చినా కూడా పాదయాత్ర చేస్తుండగా మార్గమధ్యంలో 10 కి. మీ.నడిచిన తర్వాత దోమకొండ వద్ద అడిషనల్ కలెక్టర్ విక్టర్ కలిసి ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా అర్హులైన పేదలకు చాలామందికి ఇల్లు మంజూరు కావడం విషయం లో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కి మరియు అధికారులకు సత్సంబంధాలు లేక అర్హులైన వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని అనేక లోటు పాట్లు కూడా ఉన్నాయని ప్రజలు అనుమానలు వ్యక్త పరుస్తున్నారు.. ఇలా ఇంకా ఎవరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

సస్పెక్టుల ప్రతి కదలికపై నిఘా ఉంచాలి
ముందస్తు సమాచారం సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
డయల్-100 కాల్స్‌కు వెంటనే స్పందించాలి
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 03. (ప్రజాజ్యోతి)** జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, బుధవారం మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల నియంత్రణ చర్యలపై సమీక్షించారు.ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించిన ఎస్పీ, బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సస్పెక్టుల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, నేరాల నియంత్రణ కోసం గస్తీ, పేట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయాలని సూచించారు.
పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పరిధిలోని వ్యక్తులు, సంఘటనలు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై ముందస్తు సమాచారం సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాచారం ఆధారంగా నేరాలను ముందుగానే అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
హోంగార్డు నుంచి ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఒకే విధమైన ఆలోచనా విధానం, సమన్వయం మరియు బాధ్యతతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి విషయాన్ని మొదటిసారే క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావివ్వకూడదని పేర్కొన్నారు. నిర్లక్ష్యం కారణంగా సమయం వృథా కావడంతో పాటు పనితీరు ప్రభావితమవుతుందని, అందువల్ల అప్పగించిన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.డయల్-100 కాల్స్ అందిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని, ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.
మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో కామారెడ్డి--సిరిసిల్ల రాష్ట్ర రహదారి ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి నివారణ చర్యలు అమలు చేయాలని సూచించారు.



సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.విలేజ్ పోలీసింగ్ ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని పొందుతూ నేరాల నివారణలో చురుకైన పాత్ర పోషించాలని ఆదేశించారు. అదేవిధంగా సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ముఖ్యంగా యువతకు సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లమే ఎమ్మెల్యే ధ్యేయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్




**నాగిరెడ్డిపేట్(లింగంపేట్)జూన్ 3(ప్రజాజ్యోతి);** ఎల్లారెడ్డి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ఎమ్మెల్యే మదన్ మోహన్ ధ్యేయమని లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిరాం యాదవ్ అన్నారు. లింగంపల్లి ఖుర్ద్ ఢ అడివిలింగాల్ హై లెవల్ బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి 8.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా బుధవారం లింగంపల్లి కుర్దు బ్రిడ్జి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులతో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానిక, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా కురిసిన అకాల వర్షాల వల్ల బ్రిడ్జ్ వంతెన తెగిపోవడం జరిగిందని అందుకుగాను మాట ఇచ్చిన విధంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు స్వార్థపు రాజకీయాలు చేసుడు మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు వివిధ గ్రామాల అధ్యక్షులు చైర్మన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను అవమానపరిచిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి




**రుద్రూర్,జూన్ 3(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వర్ని మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఇండియా జాతీయ జెండా ఆకారంలో కేక్ తయారు చేసి కేక్ కటింగ్ చేయడం ద్వారా జాతీయ జెండాను అవమానపరిచారని ఆరోపిస్తూ సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం రుద్రూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేశారు.ఫిర్యాదులో మార్కెట్ కమిటీ చైర్మన్ కులకర్ణి సురేష్ బాబా,వైస్ చైర్మన్ కొత్తిమీర్కర్ లక్ష్మణ్,డైరెక్టర్ పార్వతి ప్రవీణ్, నాగయ్య, భారి, గంగారాంలపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక అని,దానిని కేక్ రూపంలో తయారు చేసి కటింగ్ చేయడం జాతీయ పతాకాన్ని అవమానించడమేనని వారు పేర్కొన్నారు.ఈ ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు బోజగొండ అనిల్‌తో పాటు నాయకులు వడ్ల సాయినాథ్, రేపల్లి సాయిప్రసాద్,కుమ్మరి గణేష్,తీగుళ్ల రాజా వరప్రసాద్, బైండ్ల బాలరాజ్,ధర్మరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని వీర్ గా కిసాన్ నగర్ యువకుడు ఎంపిక



**ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 3**ప్రత్యేక అభినందన తెలిపిన గ్రామస్తులు బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామానికి చెందిన టేకం పంకజ్ ఆర్మీ (అగ్ని వీర్) లో ఉద్యోగం సాధించారు.గ్రామానికి చెందిన టేకం విజయ్, షీలా దంపతుల కుమారుడైన పంకజ్ కిసాన్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివాడు. అనంతరం తేజస్ అకాడమీ ఆర్మీ ట్రేడింగ్ మరియు సాయి ఒకేషనల్ ఆర్మూర్ లో ఆర్మీ కోర్స్ చదివాడు.తన కుమారుడు దేశ సేవకు ఎంపిక కావడంపై తల్లి తండ్రులు హర్షం వ్యక్తం తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఆర్మీ ఉద్యం సాధించిన పంకజ్ కు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పడకేసిన"ప్రజాపాలన" దరఖాస్తు

చిత్తుకాగితంలా మిగిలిన రసీదు..?

ప్రజా ప్రభుత్వం లో అందని ప్రతిఫలం


రసీదు ఇచ్చారు. ఆన్లైన్ మరిచారు..?

బాధితురాలికి న్యాయం ఎక్కడ..?

పాలన అధికారి న్యాయం చేయాలని కోరారు.

తప్పిదం జరిగిన విషయంపై చర్యలు తీసుకోవాలని ఆవేదన






**రామారెడ్డి జూన్ 03 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అధికారం చేపట్టగానే కొద్దిరోజుల్లోనే ప్రజల యొక్క సమస్యలను తెలుసుకోవడానికి అదేవిధంగా విడుతల వారీగా ప్రజల సాధక బాధలను గుర్తించడానికి ప్రవేశపెట్టిన ప్రత్యేక పథకం "ప్రజా పాలన" అయితే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తులను లబ్ధిదారుల నుండి స్వీకరించడం జరిగింది. అయితే వాటిని వెంటనే ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఆన్లైన్ చేసి తదుపరి ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలలో అర్హులైన లబ్ధిదారులు తమ కు అందాల్సిన ప్రభుత్వం నుండి ప్రతిఫలాన్ని అందే దిశగా ప్రజా ప్రభుత్వం "ప్రజాపాలన"కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు నేరుగా స్వీకరించారు. ఈ యొక్క దరఖాస్తులో లబ్ధిదారునికి అవసరమైన సంక్షేమ పథకాలు పొందేందుకు ఈ యొక్క దరఖాస్తులను పూరించి అధికారులకు అందించే దిశగా.. ఈ యొక్క దరఖాస్తు సౌలభ్యం కొరకు కిందిస్థాయి ఉద్యోగుల ద్వారా లబ్ధిదారుల నుండి నేరుగా దరఖాస్తులు పూరించి దరఖాస్తు పై గ్రామము కు సంబంధించిన కోడు ను అదేవిధంగా మండలం కోడు ను ఎంట్రీ చేసి తిరిగి దరఖాసుదారునికి రిసీవ్డ్ కాఫీ ఇవ్వడం జరిగింది. ఇంతవరకు సమంజసమే. అయితే రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన రుద్రబోయిన నరసవ్వ కీర్తిశేషులు భర్త లక్ష్మయ్య నివాసం రామారెడ్డి తను రైతు వేదికలో ప్రజా పాలన కార్యక్రమం సమయంలో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. తదుపరి అక్కడ ఉన్న సిబ్బంది వారు దరఖాస్తు తీసుకొని రసీదు తిరిగి ఇవ్వడం జరిగింది. తనకు ప్రభుత్వం నుండి అవసరమైన లబ్ధి సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు సూచించిన అర్హత సింబల్ వేసి రిసిప్ట్ తీసుకోవడం జరిగింది.

**అధికారుల జాప్యమా..?**

అయితే ఈ యొక్క ప్రజాపాలన దరఖాస్తులు చాలావరకు ఆన్లైన్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం.? అదేవిధంగా ఈ యొక్క లబ్ధిదారురాలు కార్యాలయాల చుట్టూ, గ్రామపంచాయతీ చుట్టూ, గత రెండు సంవత్సరాలుగా తిరుగుతున్న కూడా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ యొక్క లబ్ధిదారురాలికి శిథిలావస్థలో ఉన్న ఇల్లు, కలిగి ఉంది. ఇందిరమ్మ ఇల్లు కలగానే నిలిచిపోతుందా? అందరిలాగే తనకు కూడా ప్రభుత్వం ఎందుకు సహకరించడం లేదు ఆమెకు జరిగిన అన్యాయంపై ఎవరు చర్యలు తీసుకుంటారు? అందరి కి గృహజ్యోతి ఉచితంగా అందిస్తున్న విషయం అందరికీ తెలిసింది. అయితే ఈ లబ్ధిదారురాలు మాత్రం వర్తించడం లేదు కరెంట్ బిల్లు సుమారు 5000 పైన ప్రస్తుతం ఆన్లైన్లో ఎలాంటి డేటా లేదని అధికారులు చెప్పడం జరిగింది. గృహజ్యోతికి అర్హురాలు కాదు అనగానే ప్రజా పాలన స్లిప్పు చూపించగా డేటా మాత్రం కనిపించడం లేదని చెప్పకనే చెబుతున్నారు. ఇందులో ఉన్న ఆంతర్యం ఏమిటో.. ఉన్నతాధికారులు మాత్రం ప్రత్యేక చొరవ చూపి బాధితురాలికి న్యాయం చేయాలని కోరడం జరిగింది.

**అధికారులను గతంలో వివరణ కోరగా..,!**

లబ్ధిదారులు అందరూ రైతు వేదిక వద్ద ఆన్లైన్ చేసుకున్నారు. అందులో కొంతమంది డేటా ఎంట్రీ లో పొరపాటు వల్ల ఎంట్రీ కాకపోవచ్చు కాబట్టి ప్రభుత్వం నుండి ఎడిట్ ఆప్షన్ వచ్చినప్పుడు ఎంట్రీ చేద్దాం అంటూ గ్రామపంచాయతీ సెక్రటరీ నుండి మొదలు పెడితే ఎంపీ ఓ, ఎంపీడీవో వరకు లబ్ధిదారురాలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తెంపుతూనే ఉన్నారు.

**ఉన్నతాధికారులు స్పందిస్తారా..!**

ఈ యొక్క విషయంపై ఉన్నతాధికారులు, జిల్లా పాలన అధికారి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఈ యొక్క విషయంపై న్యాయం చేయాలని బాధితురాలు కోరడం జరిగింది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

పద్మాజీ వాడిలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

జూన్ 7 లోగా మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలి కలెక్టర్ వెల్లడి





**సదాశివనగర్, జూన్ 03 (ప్రజాజ్యోతి)** జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు, రవాణా ప్రక్రియల పురోగతిని పరిశీలించారు ఈ సందర్భంగా కేంద్రం ద్వారా ఇప్పటివరకు 18,840 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో 15,000 క్వింటాళ్ల మొక్కజొన్నను ఇప్పటికే గోదాములకు తరలించగా, ప్రస్తుతం కేంద్రం వద్ద 3,840 క్వింటాళ్ల మొక్కజొన్న నిల్వ ఉన్నట్లు తెలిపారు. అలాగే కేంద్రంలో ఇంకా 16 మొక్కజొన్న కుప్పలు ఉండగా, వాటి ద్వారా సుమారు 3,000 సంచుల మొక్కజొన్న కొనుగోలు జరిగే అవకాశం ఉందని వివరించారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. జూన్ 7వ తేదీలోగా మొక్కజొన్న సేకరణ ప్రక్రియను పూర్తిచేయాలని డీఎం మార్క్‌ఫెడ్‌ను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర ప్రయోజనాలు పూర్తిగా అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా సహకార అధికారి (డీసీఓ), డీఎం మార్క్‌ఫెడ్, జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం (సివిల్ సప్లైస్), తహసీల్దార్ సత్యనారాయణ. ఎంపీడీవో, సంతోష్ కుమార్. వ్యవసాయ అధికారి (ఎంఏఓ), మానిటరింగ్ అధికారి, పీఏసీఎస్ అధ్యక్షులు, సర్పంచ్ సుబ్బారావు. ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, పీఏసీఎస్ కార్యదర్శి, సిబ్బంది, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 5 న శ్రీ నిమిషంభ ఆలయంలో పూజలు అన్నదానం

ప్రజా జ్యోతి, బాల్కొండ జూన్ 3 నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని 524 సంవత్సరాల నుండి కొలువై ఉన్న శ్రీ నిమిషంభ ఆలయంలో ఉదయం అమ్మ వారికి అభిషేకం,పూజల జరుగనున్నాయని ఆలయ పూజారి బి. కృష్ణ రావు జోషి తెలిపారు."అలకొండ పురి రమ్య నగ్రై: నవబి రావృతా !తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతిష్ఠితా!! (తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వమునుండే కుల గురువైన కీ,, శే,,వారసుల నుండే నిత్య నైవేద్యం పూజలు అందు కుంటుంది.) ఈ ఆలయంలో ప్రతి నెల మొదటి శుక్రవారం అన్నదానంలో భాగంగా జూన్ నెల మొదటి శుక్రవారం టోకెన్ నెం (77) తేదీ 05- 06 2026 నిజామాబాదు జిల్లా భీంగల్ కు చెందిన బ్రహ్మ రౌతు సుజాత, రాధాకిషన్ కుమారుడు బి.తరుణ్ కుమార్ వర్మ, ఆర్మూర్ కు చెందిన నాంపల్లి మౌనిక, విజయ్ కుమార్ దత్త పుత్రిక వాణి తో శ్రీ నిమిషంబ దేవి ఆలయంలో మొట్ట మొదటి వివాహం తేదీ 30 -04-2026 తేదీ వైశాఖ శుద్ధ చతుర్థశి గురువారం వివాహం జరిగిన నందుకు ఆలయంలో అన్నదానం చేస్తున్నారు.

**అన్న దానానికి ఖాళీలు**


2026, జూలై నుండి 2026 డిసెంబర్ వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకు నే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహ ఫోటోలతో 9666759297 నంబ ర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కోరారు. అన్న దానం మహాదానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావుఈ సందర్భంగా భక్తులకు వివరించారు.

**కనపడటం లేదు**

నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదు,పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళ్ళు నిండా చీర, జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని, నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల వెంట్రు కలు విరబూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రా లను ధరించి ఆలయాల్లోకి వస్తే ఆలయంలోకి ప్రవేశం లేదని తేల్చి చెప్పారు.ఈ రోజు జరిగిన పూజ కార్యక్ర మంలో నిజామా బాదు, నిర్మల్, ప్రాంతాల భక్తులు హాజరైనారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ - నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు.పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్త. స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పొందాలని అనిసద్దామా ....మరి.




## వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక గ్రామసభలు

జూన్ 4 నుంచి 10 వరకు మండలంలోని ఎనిమిది గ్రామపంచాయతీల్లో నిర్వహణ

**ప్రజాజ్యోతి,ఏర్గట్ల,జూన్ 3:** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా వర్షాకాల సన్నద్ధత, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, జల సంరక్షణ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మండలంలోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కార్యాలయం తెలిపింది. జూన్ 4 నుంచి 10 వరకు రెండు బృందాల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. మొదటి బృందం జూన్ 4న తాల్లారంపూర్, 6న బట్టాపూర్, 8న తడపాకల్, 10న దోమ్‌చంద గ్రామపంచాయతీల్లో ఉదయం 8 గంటలకు గ్రామసభలు నిర్వహించనుంది. రెండో బృందం జూన్ 4న ఏర్గట్ల, 6న తోర్తి, 8న నాగేంద్రనగర్, 10న గుమ్మిర్యాల్ గ్రామపంచాయతీల్లో గ్రామసభలు చేపట్టనుంది. ఈ గ్రామసభల్లో వర్షాకాల సన్నద్ధత, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీల శుభ్రత, వీధి దీపాల నిర్వహణ, తాగునీటి సరఫరా, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, మొక్కల పెంపకం, వ్యవసాయ అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రహదారి భద్రత వంటి అంశాలపై చర్చించనున్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామసభలకు హాజరై తమ సమస్యలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకురావాలని మండల అధికారులు కోరారు. ఈ గ్రామసభల ద్వారా గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు దేశానికి ఆదర్శం.

రెంజల్ మండలంలో సంబరంగా నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం.



**రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి ):** ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కొనియాడారు.బుధవారం రెంజల్ మండలంలోని పలు గ్రామములలో నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు గూడుసెలు లేని తెలంగాణగా నిర్మించడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్బిన్ హందన్, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్, పలు గ్రామాల సర్పంచ్లు మాదవిసాయిలు, తిరుపతి లలితబుజ్జి, ధనుంజయ్, మల్లేష్, గాయసోద్దిన్, యోగేష్, ఉప సర్పంచులు చీలం మానసరాకేష్ రెడ్డి, కుద్దుస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావిదోద్దిన్, సురేందర్ గౌడ్, సాయి రెడ్డి, రాములు, లచ్చావర్ నితిన్, బాబు,రాజు,వెంకట్, వేణు,కార్తీక్,కిరణ్, శ్రీకాంత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## పేద ప్రజల కల నెరవేరింది

ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు చేసిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...



**ప్రజా జ్యోతి బోధన్ మే.** 3.నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లక్ష గృహప్రవేశాల కార్యక్రమ బుధవారం పట్టణంలోని స్థానిక వార్డులలో నిర్వహించారు. చక్కెర నగర్ వార్డు లోని నిర్మాణం పూర్తిచేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులు గృహప్రవేశాల ను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి నూతన గృహ ప్రవేశాలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో ఆర్డీవో విజయ్ కుమారి, ఎమ్మార్వో విట్టల్, మున్సిపల్ కమిషనర్ యాదవ్ కృష్ణ,మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి , వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ, బోధన్ టౌన్ అధ్యక్షుడు అంకుదాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినుద్దీన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కొరకై దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం.



**రెంజల్, జూన్ 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో 40 సీట్ల భర్తీ కొరకు దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని స్పెషల్ ఆఫీసర్ శ్యామల ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు కొరకు ఎస్ ఎస్ ఎస్సి మెమో, క్యాస్ట్, ఆధార్ కార్డు, ఇన్కమ్, రెండు ఫొటోస్, లు జతపరచి 12వ తేదీ వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## మంగళ్పహాడ్ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక.



**ఎడపల్లి, జూన్ 3 (ప్రజాజ్యోతి):**ఎడపల్లి మండలం మంగళ్పహాడ్ గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా అనగోని అరుణ్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా విట్ల సాయి కిరణ్ గౌడ్, కార్యదర్శిగా చెపుర్ రవీందర్ గౌడ్, క్యాషియర్‌గా దుద్దెడ సాయికృష్ణ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. గౌడ సంఘం అభివృద్ధితో పాటు కుల సంక్షేమం, యువత ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని గౌడ సంఘం సభ్యులు, పెద్దలు, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.